# ఎందుకీ ఆత్మాహుతులు?

**కోవూరు నిప్పు జిల్లాలో రాజకీయ దావానలం సృష్టిస్తూంది! సర్దుకోకుంటే ఆ మంటల్లో అందరి గతీ ఆత్మాహుతే!**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఏదో మునిగింది. కోవూరు ఉప ఎన్నిక జరిగినట్లుంది ఆ దుర్ముహూర్త బలం ఎంత ప్రగాఢమైన దంటే కాంగ్రెస్‌కు దశాబ్ద సంవత్సరాలు జరిగే వరకు దాని ప్రభావం వదలి పోయేట్లు కన్పడటం లేదు. జిల్లాలో ఎన్ని పార్టీలు, ఎన్ని సందర్భాలలో కాంగ్రెస్ పార్టీ సంక్షోభాలను చవి చూసింది కాని, ఇప్పటి వలె ఎప్పుడూ లేదు; పరిణామాల పాలైంది లేదు. ఎన్ని రాజకీయ పోరాటాలు చూశాము కాని ఇప్పటి వలె కారణం లేని వైరం వికారాలు విన్నది లేదు.

కోవూరు ఉపఎన్నికలో శ్రీ మాగుంట సుబ్బరామ రెడ్డి వ్యవహరించిన తీరు పై దీనిని అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవ రెడ్డి అనవసరంగా, అసందర్భంగా ఇచ్చిన పత్రికా ప్రకటన. అందులో చేసిన అకారణ ఆరోపణలు. చేసిన అభాండాలు కాంగ్రెస్ పార్టీకి చావు మంత్రాలుగా మారుతున్నాయి. సాధారణ రాజకీయ వాది ఎవరైనా ఈ ప్రకటనను తేలికగా తీసుకొని వుండేవారు; అంతగా అయితే ఆవేశపడి అంత కంటే పెద్ద ఆరోపణలతో ప్రత్యుత్తరం చెప్పి వుండే వారు. కాని మాగుంట సుబ్బరామ రెడ్డి గారు దాన్ని తన పరువు ప్రతిష్ఠల జీవన్మరణ సమస్యగా భావిస్తున్నారు. ఆయనలో ఆగ్రహం, ఆవేశం, క్రోధం కళ్లెం లేని గుర్రం వలె కదం తొక్కుతున్నాయి. ఆయన ఏ క్షణంలో ఏమరు పాటున మర్యాదాల మామూలు మనిషి అవుతారోనని ప్రశ్న నుండే ''అంతరంగికులు'' నిప్పు ఆరకుండా ఎగదోస్తున్నారు.

సుబ్బరామ రెడ్డి గారు అంతగా రెచ్చిపోయి రచ్చ కెక్కవలసిన పరిస్థితి

**చుట్టూ చేరిన వారి తప్పుడు సలహాలే మాగుంట సుబ్బరామ రెడ్డిని రెచ్చగొట్టి రచ్చ కీడుస్తున్నాయి! ఆనం వారి పై ఆగ్రహంతో అందరికీ దూరమౌతున్నాడు; జిల్లా కాంగ్రెస్‌లో చీలికకు కారణమౌతున్నాడు!**

ఎందులో ఏమిటి వుందా? మాకైతే కన్పించడం లేదు. ఆనం సంజీవ రెడ్డి గారికి రాజకీయ వర్తమానమూ లేదు, భవిష్యత్తూ లేదు. పిలిస్తే పలికే పెద్ద తోడుగా వుంటాడని జనార్దన రెడ్డి ప్రక్కన పెట్టుకోవడం తప్ప స్వంతంగా రాజకీయం నడిపే గలిగిన శక్తి ఆయనలో ఎప్పుడో పుడిగి పోయింది. దీనిని అధ్యక్షతా అలంకార ప్రాయమే. ఆయన చేస్తున్నది జిల్లా కాంగ్రెస్ అధ్యక్షత కాదు— జనార్దన రెడ్డి కాంగ్రెస్ పెద్దరికం. ఈ నాలుగైదేళ్లలో సంజీవ రెడ్డి గారు స్వతంత్రించి తీసుకున్న నిర్ణయం కాని, జరిపిన సభ కాని, చేసిన కార్యక్రమం కాని వున్నట్లు గుర్తుకు రావడం లేదు. కుటుంబ పరంగానూ ఆయన చేసిన దేమీ లేదు. ఆనం కుటుంబంలో రాజకీయంగా చురుకుగా వున్న వివేకానంద రెడ్డి, రామనారాయణ రెడ్డిలను అవమానించడం, అలిగ ద్రోహం తప్ప మొన్నటి ఇందిరా భవన్ ఘర్షణ వరకు సంజీవ రెడ్డి గారు వారితో కలిసిన సందర్భమే.

స్వతంత్రించి ఒక నిర్ణయం తీసుకొనే సాహసం కూడా లేని సంజీవ రెడ్డి గారి వంటి రాజకీయ వృద్ధుడితో యుద్ధం చేయడమే తమ జీవిత పరమార్థమన్నట్లు మాగుంట సుబ్బరామ రెడ్డి గారు ప్రవర్తిస్తుంటే విచారం కల్గుతున్నది. సంజీవ రెడ్డి గారు చేసింది తప్పేనను కుందాము; ఆయన చేసినవి అభాండాలేనని భావిద్దాం; ఆయన ప్రకటన మనసుకు లోతైన గాయం చేసిందనే తలుద్దాం; అంత మాత్రాన అది పనిగా ఆలోచించి, మనసు పాడు చేసుకోవడం అవసరమా? ఆయన్ను టార్గెట్‌గా పెట్టుకొని యుద్ధంచేయ బూనడం వివేకమా? ఆనం వారు రాజకీయంగా ఎప్పుడో అణగారిపోయారు. ఇప్పుడు కొత్తగా వారికి చెయుగల అపకారం ఏముంది! ఈ యుద్ధంలో వారు పోగొట్టుకో గల్గింది ఏమి వుంది? వారి దగ్గర పదవులు లేవు – పూర దిరకడానికి; వ్యాపారాలు లేవు – నష్టపరచడానికి; పదవులున్న వారెవరూ వారి దగ్గర లేరు – వర్గాన్ని చిందర వందర చేయడానికి. ఇంక ఏముందని వారితో తలపడుతున్నారు సుబ్బరామ రెడ్డి గారు? వారినేమి చేయుగలనని భావిస్తున్నారు?

కేవలం చుట్టూ చేరిన వారి తప్పుడు సలహాలే ఆయన ఆగ్రహం అట్లే కొనసాగడానికి కారణమని జనాభిప్రాయం. అది నిజం కూడా! తాజాగా, మొన్న సోమవారం పెళ్లకూరు చేత ఢిల్లీ పెద్దలకు ఒక వినతి పత్రం ఇప్పించారూ మాగుంట వారి కమాండర్ ఇన్ ఛీఫ్ శ్రీ మాదాసు గంగాధరం. రాజకీయంగా వారి అమాయకత్వానికి అద్దం పడుతున్నదా వినతి పత్రం. ఆనం సంజీవరెడ్డితోపాటు, సునీల్ కుమార్‌రెడ్డి, దేవకుమార్ రెడ్డిలపై కూడా ఫిర్యాదులు చేశారందులో! ఢిల్లీ స్థాయిలో ఫిర్యాదు చేయదగిన రాజకీయ స్థాయి వీరిలో ఎవరికైనా వుందా? ఢిల్లీ ముఖమైనా చూసివుంటారా వారెప్పుడైనా? ఏదో ఒకటి చేసి

కొరవ 12 పేజిలో

## ఉత్తరక్రియలు



ప్రముఖ వ్యాపారవేత్త, విజయా టైర్సు అధినేత

**శ్రీ రాతికింది అచ్చయ్య శెట్టి గారు**

22.6.93 తేది సా. 5.40గంటలకు

మమ్ము దుఃఖ సాగరంలో ముంచి స్వర్గస్తురాలైనారు.

**వారి ఉత్తరక్రియలు**

6.7.93 తేది మంగళవారం శిలోద్వాసన

7.7.93 తేది బుధవారం పొత్తర్లు

8.7.93 తేది గురువారం వైకుంఠ సమారాధన

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట 3/454, లక్ష్మీపురంలోని మా స్వగృహమందు జరుగును.

వారి పవిత్రాత్మకు చిరశాంతిని చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

| | | |
|---|---|---|
| భార్య | : | రాతికింది వెంకట లక్ష్మమ్మ |
| కుమారుడు | : | వెంకట సత్యనారాయణ |
| కోడలు | : | లావణ్య కుమారి |
| మనుమలు | : | వినోద్ కుమార్, మాధవరావు<br>సురేష్‌బాబు |

# చట్టంబూచిచూపి త్రాగుడు మాన్పలేరు!

గవర్నర్ పర్యటన జిల్లాలో సారా నిషేధ ఉద్యమానికి స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కల్పించింది. ప్రభుత్వం నిషేధపు ఉత్తర్వు జారీ చేసే వరకు

> **గవర్నర్ రాకతో ఉద్యమం మత్తు వదలింది! అక్షరాస్యత వలె అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నారు! కేసుల భయం పెడుతున్నారు!**

ఆందోళన జరిపిన ఉద్యమ కారులు ఆ తర్వాత చప్పబడి పోయారు. అప్పటి వరకు పేద ప్రజల కోసం కడివెడు కన్నీళ్లు కార్చి, నటనలు చేసిన రాజకీయ పార్టీలన్నీ అదృశ్యమై పోయాయి. ఎన్టీఆర్ జాడను లేదు; సిపిఎం ఇతరత్రా బిజీ అయిపోయింది; బిజెపి నుంచి సందడే లేదు. సున్నితమైన ఈ సాంఘిక సమస్య ఓట్ల చలువ కళ్లద్దాలతో తప్ప చూడలేని రాజకీయ నాయకుల చేతిలో చిక్కి పోవడం వల్లనే -సారా నిషేధమే సారా నిరోధ ఉద్యమానికి పరమార్థ మన్న దురభిప్రాయానికి దారి తీసింది. ప్రభుత్వం చట్టం చేసినంత మాత్రాన ఏ కారులకు భయపడి అమ్మేవారు, త్రాగేవారు రహస్యంగా తమ పనులు చేసుకొనే వారు. ఎంతో మంది పేదలు, అందుబాటులో లేక పోయినప్పటికీ సారాకు దూరమైనారు. ఉద్యమం చప్పబడిన తర్వాత అంతా బహిరంగమై పోయింది. స్మగ్లింగ్ విచ్చలవిడిగా ప్రారంభమైంది. ఇటు ఎక్సైజ్ అధికార్లకు, అటు దొంగసారా వ్యాపారులకు పట్టంటే డబ్బు. కొందరు స్థానిక ప్రజలతో సంబంధాలుండడంతో జిల్లా కాంట్రాక్టర్లను విలువరించినంత సులభంగా వీరి వ్యాపారానికి బ్రేక్ వేయడం వీలు పడడం లేదు.

ఈ నేపథ్యంలో గవర్నర్ శ్రీ కృష్ణకాంత్ రెండు రోజులు చేసిన పర్యటన ఇటు అధికారులు, అటు ఉద్యమకారులలో మత్తు వదలగొట్టింది. పాత ఉత్సాహం కొత్తగా తెచ్చుకొని మరలా ఉద్యమాన్ని ఖులాతున్నారు. కార్యక్రమాలు ఎక్కడి కక్కడే నిలిపి వేస్తారు. సంపూర్ణంగా సారాను బంద్ చేసి, త్రాగుడు హాని చేసే గ్రామాలలో మంచినీటి పథకాలు సత్వరం మంజూరౌతాయి. స్కూలు బిల్డింగ్ రిపేర్లు, పంచాయితీ రాజ్ సిబ్బంది సారా ఉద్యమంలో పాలు పంచుకోవాలి.

> **మహిళలను చైతన్య పరచి, ఇళ్లలో పరివర్తన తేవడమొక్కటే ఉద్యమ సాఫల్యానికి మార్గం!**

> **అయ్యవార్లకు ఈ పని చెప్తే చదువులు చట్టుబండలే! చీప్ విస్కీతో బ్రాందీ షాపులు లక్షలార్జిస్తున్నాయి!**

సాంఘిక సమస్యా పరిష్కారం కాదని అందరికీతెలుసు. కేవలం జిఓ కాగితాలతో ప్రజలలో మార్పు వచ్చేటట్లయితే వరకట్నం వంటి దురాచారాలు, వ్యభిచారం వంటి దుర్వ్యసనాలు ఎప్పుడో అంతరించి వుండాలి. చట్టాలతో ఎప్పుడూ పరివర్తన రాదు, రాబోదు. అందువల్ల నిషేధపుటుత్తర్వు వచ్చిన తర్వాత త్రాగుడు యథా ప్రకారం తిరిగి మొదలైంది. అప్పటి వరకు ఉద్యమ చిన్న చిన్న వ్యాపారులు ఈ నాలుగైదు నెలల్లో మిద్దెలు, మేడలు కట్టేంత సంపాదించ గల్గారంటే, స్మగ్లింగ్ ఎంత విశృంఖలంగా కొనసాగుతున్నదీ అర్థం చేసుకోవచ్చు. ఇది వరకు జిల్లాకు నలుగురైదుగురు కాంట్రాక్టర్లుండే వారు; ఇప్పుడు మండలానికి నలుగురు తయారైనారు. సులభంగా ధనం సంపాదించడానికి ఈ స్మగ్లింగ్‌ను తమ జీవనాధారం చేసుకొంటున్నారు. ఎక్కడికక్కడ వ్యాపారులు తయారు కావడం, వారికి స్థానిక పరిస్థితులు, కలెక్టర్ శ్రీ సాంబశివ రావు గారు కూడా జిల్లా యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నారు. రేపటి. (3 తేది) నుంచి వారం రోజుల పాటు జిల్లా అంతా సారా వ్యతిరేక ప్రదర్శనలు, ఊరేగింపులు, సభలు నిర్వహిస్తారు. ప్రతి గ్రామంలో ఒక కమిటీ నియమితమౌతుంది. ఆ సభ్యులకు గుర్తింపు కార్డు లిస్తారు. సారా కేసులతో సంబంధం వుంటే రేషన్ కార్డులు రద్దు అవుతాయి. సారా త్రాగుతున్నారనే వార్త తెలిసిన గ్రామాలలో అభివృద్ధి

అయ్యవార్లు ర్యాలీలు, ఊరేగింపులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో త్రాగుడు వ్యతిరేక ప్రచారం చేపట్టాలి. పిల్లలనూ ఇందులో భాగస్వాములను చేయాలి. అధికారులు సిబ్బంది ఉద్యమ కారులకు అండగా నిలవాలి. వారికి రక్షణ కల్పించాలి. ఇవి

కొరవ 7 పేజీలో

## మునిసిపాలిటీగా చేయరు, పంచాయితీగా పని చేయదు- వెంకటగిరి గతి అధోగతే!

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వెంకటగిరి మేజర్ పంచాయితీని మునిసిపాలిటీగా మార్చాలన్న ప్రతిపాదన ఏ దుర్ముహూర్తాన సమర్పించారో గాని అది ప్రజల పాలిట శాపంలా పరిణమించింది. మునిసిపాలిటి చేస్తామని ఐదేళ్ల క్రితం పంచాయితీ ఎన్నికలు నిర్వహించక పోవడంతో ప్రజా ప్రతినిధి లేకుండా పోయారు. కొన్నాళ్ల పరవక పోయినా, వీధి దీపాలు వెలగడం లేదని చెప్పి ప్రజల మొర ఆలకించే వారెవరూ లేరు. సంవత్సరాల తరబడి మునిసిపాలిటీ కాలేక పూర్తిస్థాయి పంచాయితీ కార్యకలాపాలు జరగక రెండింటికి చెడిన రేవడిలా వెంకటగిరి పంచాయితీ ప్రస్తుతముంది.

### నత్తనడకన సాగుతున్న హాస్టల్ భవన నిర్మాణం

ఐదేళ్ల క్రితం పని ప్రారంభించిన వెంకటగిరి ఎస్.సి. బాలుర హాస్టల్ భవన నిర్మాణపు పనులు నేటికి నత్త నడకన సాగుతున్నాయి. అరవ బ్రాహ్మణ వీధిలో గల ఇరుకైన అద్దె భవనంలో కనీస వసతులు లేక అల్లాడి పోతున్న విద్యార్థుల అవస్థల్ని చూసిన అప్పటి జిల్లా కలెక్టర్ కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసారు. క్రాస్ రోడ్స్ సమీపంలో నిర్మాణపు పనులు పేరుకు మాత్రమే చేపట్టిన కాంట్రాక్టర్లను అడిగే నాథుడే లేక పోవడం వల్ల అర్థాంతరంగా పనిని నిలపేశారు. అద్దె భవనంలో ప్రత్యక్ష నరకాన్ని చవి చూస్తున్న బాలల స్థితిని మళ్లీ ఏ అధికారి యైనా చూసి తగిన ఉత్తర్వులిస్తే గాని తిరిగి పనులు ప్రారంభం కావు. కాని అంత దయార్ద్ర హృదయం గల అధికారి ఎవరైనా వున్నారా?

కొరవ 7 పేజీలో

**జిల్లా వార్తలు**

ఎమ్మార్వో, ఎమ్డీఓలు, స్పెషలాఫీసర్లుగాలు వ్యవహరించారే తప్ప గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను కూడా తీర్చలేక పోయారు. ఇప్పుడున్న స్పెషలాఫీసరైన పంచాయితీ విస్తరణాధికారి అదే దారిలో నడుస్తున్నారు. విడుదలైన రోజ్‌గార్ నిధుల పనులను తక్షణ ప్రజావసరాల పనుల వెచ్చించక అధికారుల ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. ఇక్కడక్కడ ప్రజలడిగినా సమాధానం చెప్పే అధికారి కరువయ్యాడు. రెండు నెలల క్రితం ఇక్కడ పనిచేస్తున్న కార్యనిర్వహణాధికారిని కూడ బదిలీ చేయడం వెంకటగిరి పంచాయితీ దిక్కూ దివాణం లేనిదయ్యింది. మంచినీళ్లు రాక ... మురుగు కాల్వలు ఉద్ర

# ఉత్తరక్రియలు

# శ్రీమతి చిల్లకూరు వెంకట సుబ్బమ్మ

గూడూరు

28.6.93 తేదీన స్వర్గస్థులైనారు.

7.7.93 బుధవారం శిలాప్రతిష్ఠ

8.7.93 గురువారం రేవు, బ్రాహ్మణ బియ్యాలు

గూడూరులోని మా స్వగృహమునందు

జరుగును. తెలుపడమైనది.

**Dr. C.R. రెడ్డి**
భర్త

Sri Sai Ads., GUDUR

